RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 92 పేజీలు - 08 శనివారం 28 ఫిబ్రవరి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక


## ఎపి కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్

- నేడు బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడి



2లో

## నేటి నుంచి హెచ్‌పీవీ వ్యాక్సినేషన్




తొలి అక్షరం/హైదారాబాద్,ఫిబ్రవరి 27: రాష్ట్రంలో సర్వైకల్(గర్భాశయ ముఖద్వార) క్యాన్సర్ నివారణ లక్ష్యంగా నేటి నుంచి హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వ్యాక్సినేషన్ డ్రైవ్ నిర్వహించను న్నారు. కింగ్ కోఠి జిల్లా దవాఖానలో నేడు (శనివారం) ఉదయం 11 గంటలకు వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ మంత్రి మిగతా2లో...

## తమిళనాడు ఒకే విడతలో ఎన్నికలు

- పరిశీలనలో ఉందన్న ఎన్నికల సంఘం ఛైర్మన్




2లో

## దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి




- కేటాయించిన స్థలంలోనే చెత్త వేసేలా అవగాహన
- హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు
- అవసరమైతే కిచన్‌లలో సిసి కెమెరాల ఏర్పాటుతో పరిశీలన
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

తొలి అక్షరం/హైదారాబాద్,ఫిబ్రవరి 27: శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశంచేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీట్‌లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. హోటల్స్‌కి రేటింగ్, సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని సూచించారు. మిగతా2లో...

## ఢిల్లీ మద్యం కేసులో అభియోగాలే తప్ప ఆధారాలేవీ..

- కేసును కొట్టివేస్తూ సిబిఐపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- ఆధారాలు లేకుండా కేసు నడిపారని మండిపాటు
- కేజ్రీవాల్, సిసోడియా, కవితలపై కేసు కొట్టివేత
- ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేస్తామని సిబిఐ వెల్లడి



తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 27: ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ , మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది. ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు మిగతా2లో...

## జీఐ ఆన్ వీల్స్.. టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం

- బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన
- జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులు
- జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్ , మంత్రి పొన్నం




తొలి అక్షరం/హైదారాబాద్,ఫిబ్రవరి 27: దేశంలోనే తొలిసారిగా 'జీఐ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు.సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకు రావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ మని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం మిగతా2లో...



## న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

- కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ఆనాడే చెప్పా...
- కష్టకాలంలో అండగా నిలిచి వారిందరికీ కృతజ్ఞతలు
- ఢిల్లీ కోర్టు తీర్పుపై కవిత హర్షం

తొలి అక్షరం/హైదారాబాద్,ఫిబ్రవరి 27: న్యాయ వ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత అన్నారు. తను నిందితురాలిగా ఉన్న దిల్లీ మద్యం కేసును కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను. మిగతా2లో...

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా.. నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే...

- పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం - రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందన కెటిఆర్




తొలి అక్షరం/హైదారాబాద్,ఫిబ్రవరి 27: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. మిగతా2లో...

## జూబ్లీహిల్స్‌లో ప్లై ఓవర్ పనులు ప్రారభం

- ట్రాఫిక్ మళ్లింపు చేపట్టిన పోలీసులు
- పనులు పరిశీలించిన సిపి సజ్జన్నార్



తొలి అక్షరం/హైదరాబాద్,27:బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లో పార్క్ హయత్ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమ య్యాయి. నిర్మాణ పనులని మేఘా నిర్మాణ సంస్థ ప్రారంభించింది. వంతెన నిర్మాణ పనులు ప్రారంభమైన ప్రాంతాన్ని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. సీపీ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవి స్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రా రంభమైన సందర్భంగా శుక్రవారం నుంచి పలుమార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మిగతా2లో...

## లొంగిన మావోయిస్టులకు అండ

- రివార్డులు త్వరగా అందచేస్తాం
- లొంగిన నేతలతో సిఎం రేవంత్ భేటీ



తొలి అక్షరం/హైదారాబాద్,ఫిబ్రవరి 27: మావోయిస్టుల అగ్రనేతలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ క్రమంలో మావోయిస్టుల లొంగుబాటు పాలసీపై సీఎం చర్చించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని పలకరించారాయన. మావోయిస్టుల పునరావాసంపై హామీ ఇచ్చారు. లొంగిపోయిన మావో నేతలపై ఉన్న రివార్డును వెంటనే అందించేలా మిగతా2లో...

# ఢిల్లీ మద్యం కేసులో అభియోగాలే తప్ప ఆధారాలేవీ

(మొదటి పేజీ తరువాయి)

జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు తెలిపింది. వారిపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో సీబీఐ విఫలమైందని వ్యాఖ్యానించింది. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగా ఈ కేసులో కుట్ర జరిగిందని సీబీఐ అధికారులు ఆరోపించారని న్యాయ స్థానం పేర్కొంది. కానీ దానిని నిరూపించడంలో విఫల మయ్యారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎక్సైజ్ పాలసీపై ముగ్గురు న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన ప్రకటనపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సీబీఐ అధికారులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితలను అధికారులు అరెస్టు చేశారు. వారు బెయిల్‌పై విడుదలయ్యారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.

# జీఐ ఆన్ వీల్స్.. టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవడం అవసరమని తెలిపారు. సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచుతాయని, కళాకారులకు గౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం గవర్నర్ గారి దూరదృష్టి ఫలితమని తెలిపారు. జీఐ ఉత్పత్తుల ప్రాచుర్యం, మార్కెటింగ్ మరియు విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని చెప్పారు. టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోచంపల్లి ఇక్కత్ వరంగల్ , వరంగల్ తివాచీలు (కార్పెట్లు), కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట్ చీరలు, చెరియల్ స్క్రోల్ పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్ వంటి తెలంగాణకు చెందిన ఆరు ప్రముఖ జీఐ హస్తకళలను బస్సులపై ప్రత్యేకంగా ప్రతిష్ఠించారు. ఈ కళారూపాలు తెలంగాణ కళాకారుల నైపుణ్యానికి ప్రతీకలుగా నిలుస్తూ, ప్రజా రవాణా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం పొందనున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థను సృజనాత్మక వేదికగా మలచి, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా చేపట్టటం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ నాగి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమం గవర్నర్ గారి ఆలోచనల ఫలితమని తెలిపారు. బస్సులపై జీఐ కళారూపాలను ప్రదర్శించడం ద్వారా సంస్కృతిని ప్రజలకు చేరువ చేయడంతో పాటు కళాకారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యమని చెప్పారు. బస్సులపై ప్రదర్శించిన డిజైన్లను జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతులు మెమొంటోలు అందజేశారు. జీఐ గుర్తింపుల సాధనలో సేవలందించిన సుభజిత్ సహా ప్రత్యేకంగా సన్మానించారు. ఆరు జీఐ కళారూపాలకు చెందిన కళాకారులను కూడా ఘనంగా సత్కరించారు. తదనంతరం గవర్నర్ , మంత్రి , జిల్లా కలెక్టర్ టీజీఎస్ఆర్టీసీ అధికారులు కలిసి జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ÷బిగోళిక సూచిక (జీఐ) అనేది ఒక ప్రాంతానికి ప్రత్యేకమైన ఉత్పత్తి లక్షణాలు, నైపుణ్యం, సంప్రదాయాన్ని ప్రతిబింబించే సమిష్టి మేధో సంపత్తి హక్కు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి 18 జీఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులు ఉన్నాయి. జీఐ గుర్తింపు ద్వారా సంప్రదాయ కళలు, వారసత్వాన్ని సంరక్షించడం, నకిలీలను నివారించడం, కళాకారులకు గుర్తింపు కల్పించడం, వారి జీవనోపాధిని స్థిరంగా నిలుపుటకు దోహదపడుతుంది. కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజశేఖర్ , శ్రీ ఖుస్రో షా ఖాన్, రీజినల్ మేనేజర్లు శ్రీలత , సుధ పరిమళ , జేఎన్ఏఎఫ్ఏయూ ప్రతినిధులు, కళాకారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా..నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే...

(మొదటి పేజీ తరువాయి)

నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, ప్లలె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్టాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు. ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

(మొదటి పేజీ తరువాయి)

ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది. దీంతో నేను, నా కుటుంబం కొన్ని నెలలపాటు క్షోభ అనుభవించాం. విపక్షాలను వేధించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. కోర్టు తీర్పు రాకుండానే నాపై కొందరు అనుచితంగా మాట్లాడారు. కష్ట సమయంలో అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను అని కవిత అన్నారు. కోర్టు తీర్పు వెలువడిన అనంతరం 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో ఆమె పోస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చీట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియాతో పాటు కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది. లిక్కర్ కేసులో ఐదు నెలల పాటు కవిత జైల్లో ఉన్నారు. లిక్కర్ కేసులో కోర్టు తీర్పుపై కవిత స్పందించారు. కవిత మాట్లాడుతూ.. నిజం గెలిచింది.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చా.. నా తల్లిదండ్రులు, అత్తామామలు మాకు అండగా నిలిచారు.. కేసీఆర్, బీఆర్ఎస్‌ని టార్గెట్ చేయడానికే ఈ కేసు పెట్టారు.. నన్ను మూడేళ్ల పాటు నానా మాటలు అన్నారు.. సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు.. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని నిరూపితమైంది.. నాకు అండగా నిలిచిన వారిని మరిచిపోను అంటూ కవిత భావోద్వేగానికి గురైంది.


# మెడికల్ సీట్ల పేరుతో వందమందికి మోసం

**• ఇద్దరు కేటుగాళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 27:** మెడికల్ సీట్లు ఇప్పిస్తామని చెప్పి దాదాపు 40 లక్షల రూపాయలు మోసం చేసిన ఘటన కుత్బుల్లాపూర్, పేట్ బాషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శుక్రవారం మోసానికి పాల్పడిన ఇద్దరు కేటుగాళ్లను పేట్ బాషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. జీడిమెట్ల విలేజ్ లోని ఓ బాధితుని ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు ఎస్.హెచ్.ఓ తెలిపారు. ఈ కేసులో ఇద్దరు నిందితులు అర్విండ్ రావు(40), న్యూఢిల్లీ, వెంకటరావు(58) హైదరాబాద్ లో అరెస్ట్ చేశారు. దేశవ్యాప్తంగా నీట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులే టార్గెట్ గా దాదాపు 100 మందిని మోసం చేసినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. దాదాపు 2 కోట్ల50 లక్షలకు పైగా మోసం చేసినట్టు పోలీసుల వెల్లడించారు. నిందితుల నుంచి నకిలీ అలాట్‌మెంట్ లెటర్స్, ఐడీలు, నకిలీ ఒప్పందపత్రాలు, 4 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు.

# చిలకూరు పూర్వ ప్రధానార్చకులు సౌందర్ రాజన్ కన్నుమూత

**• మృతికి పలువురు ప్రముఖులు సంతాపం**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 27:** చిలుకూరు బాలాజీ ఆలయ పూర్వ ప్రధాన అర్చకుడు సౌందర్ రాజన్ (90) కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సమస్యల కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. శుక్రవారం చిలుకూరులోని నివాసంలో కన్నుమూశారు. ఈ మేరకు ఆయన తనయుడు, ఆలయ ప్రస్తుత ప్రధాన అర్చకుడు రంగరాజన్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఈ ప్రసిద్ధ ఆలయాన్ని సౌందర్ రాజన్ ఎంతో కాలం క్రమశిక్షణతో, సేవానిరతితో నిర్వహించారు. భక్తులతో మమేకమై స్వామి వారి ప్రసాదాన్ని, సేవా విధానాన్ని ఎంతో ప్రశాంతంగా వివరించేవారు. వీసా దేవుడిగా చిలుకూరి ఆలయాన్ని ఆయన ప్రసిద్ధి పొందేలా చేశారు. ఇక్కడ భక్తులందరికీ ఒకేతరహా దర్శనంతో అవకాశ కల్పించారు. హుండీ లేకుండా చేశారు. భక్తులు నేరుగా దర్శనం కలిగించుకునేలా ఆలయాన్ని తీర్చిదిద్దారు. అలాగే ఆలయాన్ని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నించినా కోర్టుల ద్వారా దివంగత సౌందర్ రాజన్ పోరాడి అడ్డుకున్నారు. ఇకపోతే సౌందర్ రాజన్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కామర్స్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. సుదీర్ఘ కాలం ప్రొఫెసర్‌గా, తరవాత ఆయన ఉస్మానియా వర్సిటీ రిజిస్ట్రార్‌గా కూడా పనిచేసి రిటైర్ అయ్యారు. తరవాత వంశపారంపర్య ఆలయ అర్చకవృత్తిలో స్థిరపడ్డారు. ఆయన మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. సమాచారశాఖ మాజీ కమిషనర్ కెవి రమణాచారి, తెలంగాణ శ్రీవైష్ణవసంఘం ప్రతినిధులు కూడా సంతాపం తెలిపారు.

# ఎపి కొత్త సిఎస్‌గా సాయిప్రసాద్

**తొలి అక్షరం/అమరావతి,ఫిబ్రవరి 27:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయి ప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్ పదవీ కాలం ఫిబ్రవరి 28తో ముగియనుంది. ఆయన స్థానంలో సాయి ప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఇప్పటికే అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం ఉదయం ఆయన ఏపీ సచివాలయంలో నూతన సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపడతారు. 1991 ఐఏఎస్ బ్యాచ్ ఏపీ క్యాడర్‌కు చెందిన జి.సాయి ప్రసాద్ ఎంటెక్ పూర్తిచేశారు. 1991 ఐఏఎస్‌కు ఎంపికై 1992 నుంచి 1993 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరంగల్ అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. అనంతరం 1993 నుంచి 1995 వరకు పాడేరు అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. 1995 నుంచి 1997 వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా విధులు నిర్వహించారు. 1997 నుంచి 1998 వరకు కడప జాయింట్ కలెక్టర్‌గా పనిచేశారు. 2000 నుంచి 2003 వరకూ కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. 2010 నుంచి 2011 వరకు ఏపీ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా విధులు నిర్వహించారు. 2024 జూన్ నుంచి 2025 జనవరి వరకు జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న సాయి ప్రసాద్ శనివారం నూతన సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టబోతున్నారు.

# తమిళనాడు ఒకే విడతలో ఎన్నికలు

**తొలి అక్షరం/చెన్నై,ఫిబ్రవరి 27:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో నిర్వహించాలని పలు పార్టీలు సూచించినట్టు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. వారి విజ్ఞప్తులను వివిధ కోణాల నుంచి పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పుడే దీనిపై ఒక స్పష్టత ఇస్తామని అన్నారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై జ్ఞానేశ్ కుమార్ శుక్రవారంనాడు సమీక్ష జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్రంలో జరిపిన ఎస్ఐఆర్ ప్రక్రియ దేశానికే ఒక మోడల్‌గా నిలిచిందని, విజయవంతంగా ఈ ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. ఎస్ఐఆర్‌తో పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగించనున్నట్టు కొన్ని రాజకీయల పార్టీలు విమర్శించినప్పటికీ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విషయంలో ఈసీ అధికారులు ఎంతో ప్రొఫెషనలిజం కనబరిచారని ప్రశంసించారు. ఇటీవల కాలంలో ఏమాత్రం పొరపాట్లకు తావీయకుండా బీహార్ ఎన్నికలు జరిగాయని, అంతకు మించి మరింత మెరుగ్గా తమిళనాడులో ఎన్నికలు నిర్వహిస్తామని, సరికొత్త రికార్డు సృష్టిస్తామని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయిన ఏడు రోజుల వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో వీవీపాట్ల స్లిప్పులను చేసుకోవడానికి అభ్యర్థులను అనుమతిస్తామని సీఈసీ తెలిపారు. అయితే ఇందుకు కొంత మొత్తం చెల్లించాలని అన్నారు. ఈవీఎం రౌండ్లకు ముందు పోస్టల్ బ్యాలెట్లను రెండు రౌండ్లు కౌంటింగ్ జరుపుతామని చెప్పారు.

# దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

ఫైర్ సేఫ్టీ విషయంలో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్ వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని సిగ్నల్ జంక్షన్స్, సర్కిల్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలిని సీఎం రేవంత్‌రెడ్డిసూచన చేశారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హోటల్స్ లోని కిచెన్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలన్నారు.

# లొంగిన మావోయిస్టులకు అండ

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అనుమతిస్తే జైల్లో ఉన్న మావోయిస్టులను కలుస్తామని మావోయిస్టు నేతలు పేర్కొన్నారు. అలాగే , లొంగిపోయిన మావోయిస్టుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లొంగిపోవ టానికి చొరవ చూపిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌కి మావోయిస్ట్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. చట్టప్రకారం పునరావాసం, రక్షణ పరమైన సహకారం తమ ప్రభుత్వం అందిస్తుందని భరోసా కల్పించారు. మావోయిస్టుల లొంగుబాటుపై తెలంగాణ అసెంబ్లీలో ప్రకటన చేస్తానని తెలిపారు. మావోయిస్టులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు బాగున్నాయని మావోయిస్టులు అన్నారు. ఈ ప్రభుత్వ లొంగుబాటు పాలసీ బాగుందని సీఎంకు మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ తెలిపారు. తమ భవిష్యత్ ప్రణాళికలపై సీఎం రేవంత్‌రెడ్డికి మావోయిస్టు అగ్రనాయకులు వివరించారు.

# జూబ్లీహిల్స్‌లో ఫ్లై ఓవర్ పనులు ప్రారభం

(మొదటి పేజీ తరువాయి)

సీపీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. ఇందులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు ఫ్లై ఓవర్ , ఏడు అండర్ పాసుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ రోజు పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఇవాళ నుంచి నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. ఇప్పటికే వాహనదారులకు పలు సూచనలు చేశామని అన్నారు. రెండు సంవత్సరాల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్లాన్ చేశామని తెలిపారు. నిర్మాణ సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎలాన్ చేశామని చెప్పుకొచ్చారు. ఫ్లై ఓవర్ నిర్మాణ సమయంలో ప్రజలు సహకరించాలని కోరారు. వివిధ ప్రాంతాల్లో నిర్మాణ పనులు దశల వారీగా జరుగుతాయని వెల్లడించారు. రాత్రి వేళ ఎక్కువగా పనులు చేయాలని నిర్మాణ సంస్థలను కోరామని అన్నారు. బేస్‌మెంట్ పూర్తి అయితే తర్వాత ట్రాఫిక్ ఆంక్షలు సవరించే అవకాశం ఉంటుందని తెలిపారు. 7 అండర్ పాసులు, 7 ఫ్లై ఓవర్ అందుబాటులోకి వస్తే ఆయా రోడ్లు సిగ్నల్ ఫ్రీగా మారుతాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బీఆర్ పార్కు చుట్టూ 7 ఫ్లై ఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం ప్రారంభమైందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు.

# నేటి నుంచి హెచ్‌పీవీ వ్యాక్సినేషన్

(మొదటి పేజీ తరువాయి)

దామోదర్ రాజనర్సింహ ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4లక్షల మంది బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వనున్నారు.

# రాష్ట్రంలో కేన్సర్ నివారణ దిశగా మరో ముందడుగు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి 27:** సర్వైకల్ కేన్సర్ నివారణెళి లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ చేపట్టనున్నారు. కింగ్ కోఠి డిస్టిక్ట్ హాస్పిటల్‌లో శనివారం ఉదయం 11 గంటలకు వ్యాక్సినేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు ఆరోగ్యశాఖ తెలిపింది.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు

• విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ




**పెద్దవంగర ఫిబ్రవరి 27 తొలి అక్షరం:** మండల కేంద్రంలో బొమ్మకల్ గ్రామం లొ జడ్పీ ఎస్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని జరిగిన స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలొ విద్యార్థులు ఉపాధ్యాయులుగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉన్నదని పాఠశాల గెజిట్ హెడ్మాస్టర్ శోభారాణి ఆనందం వ్యక్తం తెలియజేసినారు పాఠశాలలోని 10వ తరగతి 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు నేటి స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొని ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించి ఈనాటి స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలో డిఇఓ జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ బానోత్ సౌత్.పాఠశాల హెచ్ఎం గా బి నవ్య. ఎంఈఓ గా డి నవనీత్ నాయక్.ఎం దీక్షిత నవ్య. కళ్యాణి.రాజేశ్వరి.ప్రవళిక. అభిరామ్. వరుణ్.కార్తీక్.పిఈటి దివ్య.వైష్ణవి. చరణ్.బి చరణ్.నవీన్.నితిన్.మణికంఠ. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా హరినాథ్. సిద్ధు.ఆఫీస్ సబ్ అడ్వైజర్ గా వ్యవహరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి హెచ్ఎంగా వ్యవహరించిన బి నవ్య. అధ్యక్షతన వహించారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఉన్నతమైనదని అన్నారు ఒకరోజు పాటలు బోధిస్తే మా ఉపాధ్యాయులు ఎంత కష్టపడి మాకు పాఠాలు బోధిస్తున్నారనేది అర్థమయింది అని అన్నారు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ బొమ్మకల్ హెచ్ఎం శ్రీమతి లీల శోభారాణి. మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులు టీచర్స్ చక్కగా పాఠాలు బోధించారు అలాగే ఈ సంవత్సరం ఎస్ఎస్సి ౦౦౩ లొ పబ్లిక్ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని అన్నారు స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులు విద్యార్థులకు బి ఎల్ల గౌడ్.కే సురేష్.సిహెచ్ రవీందర్. డి సురేష్.గాడి పెల్లి రమేష్ బాబు.భాస్కర్. ప్రవీణ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు

# కక్కిరేణి గ్రామంలో 180 మందికి వైద్య పరీక్షలు...







**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 27:** రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో రామన్నపేట లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ యశోద ఆసుపత్రి సౌజన్యంతో శుక్రవారం కక్కిరేణి గ్రామంలో వైద్యులు 180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా లయిన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్స్ గాలయ్య బోయ, కార్యదర్శి డాక్టర్ వనకంటి భాస్కర్ రావు మాట్లాడుతూ క్లబ్బు ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే కక్కిరేణి గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించామని, 15 మంది యువకులు రక్తదానం చేశారన్నారు. క్లబ్బు సేవలను మరింత విస్తృతపరచడానికి సమయతమవుతున్నామని వారు తెలిపారు. నూల సిద్ధప్ప, సంజీవరెడ్డి, యాపాల కృష్ణారెడ్డి, అనువర్ణా దేవి, గుత్త నరసింహారెడ్డి, బొడ్డు సురేందర్, గ్రామ సర్పంచ్ చిల్లా .మధురవేణి సురేష్ గ్రామ కార్యదర్శి ఉమాశంకర్ మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి నాయకులు పిట్ట రాంరెడ్డి మాదూరి సోమేశ్వరరావు వేముల. దయాకర్ వేముల. సైదులు నడిగోటి .గణేష్ పాపని .జయప్రకాష్ జోగు.కిషన్ గ్రామీణ యువత తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్‌కు వంద ఎలక్ట్రిక్ బస్సులు

• హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ కలెక్టరేట్ లో ఆర్టీసీ,రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ప్రజా రవాణాలో భాగంగా గ్రేటర్ వరంగల్ నగరానికి ప్రభుత్వం వంద ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేసిందని,బస్సుల నిర్వహణ కోసం ప్రతిపాదిత స్థలాన్ని త్వరగా అప్పగించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఆర్టీసీ,రెవెన్యూ శాఖల అధికారులతో ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ కోసం మడికొండలో ప్రతిపాదిత స్థలం,నిర్వహణ అంశాలకు సంబంధించిన వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన వంద ఎలక్ట్రిక్ బస్సులు గ్రేటర్ వరంగల్ పరిధిలో నడుస్తాయన్నారు. మడికొండలో ప్రతిపాదిత ఐదెకరాల స్థలాన్ని ఆర్టీసీ,రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని ఆదేశించారు.స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా హనుమకొండ చౌరస్తా బస్ బే అభివృద్ధి చేయడంపై ఆర్టీసీ,కుడా అధికారులతో ఈ సందర్భంగా చర్చించారు.కాజీపేటలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ అంశాలపై సమీక్షించారు.ఈ సమావేశంలో డిప్యూటీ ఆర్ ఎం భాను కిరణ్,మధు,హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, తహసీల్దార్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# చనిపోయిన కుటుంబాలకు న్యాయం చేయాలని నార్కట్పల్లి చౌరస్తాలో ధర్నా

• అఖిలపక్షం ఆధ్వర్యంలో...



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 27:** గురువారం రాత్రి నార్కట్పల్లి నల్గొండ చౌరస్తా వద్ద అసంపూర్తిగా ఉన్న రోడ్డు నుండి లారీ అతివేగంతోటి వచ్చి షాపుల పైకి దూసుకెళ్లింది ఈ ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు న్యాయం చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాకు కూర్చున్నారు రోడ్డు మీద ఉన్న నాయకులన పోలీసులు లేపడంతో తోపులాట జరిగింది అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా రోడ్డు వెడల్పు పనులు ఆగిపోవడంతో వరుస సంఘటనలు జరిగి మృతి చెందుతున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టింపు లేదు రోడ్లు భవనాల శాఖ మంత్రి సొంత మండలలో రోడ్లు సరిగా లేక ఘటనలు జరగడం సిగ్గుచేటు ఈ ప్రభుత్వానికి కనీసం ఎమ్మెల్యే అయినా చొరవ చూపకపోవడం దుర్మార్గం మృతుల దగ్గరికి ప్రభుత్వ నుండి ఏ ఒక్కరు వచ్చి పరామర్శించకపోవడం దుర్మార్గం వెంటనే మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని అలాగే నార్కట్పల్లిలో అసంపూర్తిగా ఉన్నటువంటి రోడ్డును వెంటనే పూర్తిచేసి గ్రామాలకు కనెక్టివిటీ ఉన్న రోడ్లను వెంటనే అభివృద్ధి చేయాలని ఇలాంటి వరుస ఘటనలు మల్ల జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,బిజెపి మండల అధ్యక్షులు మెడబోయిన శ్రీనివాస్ యాదవ్, నోముల నాగరాజు, వడ్డేపల్లి నాగరాజు, ఎడ్ల మహాలింగం, నడింపల్లి శ్రవణ్ కుమార్, నీళ్లకంటి శ్రీకాంత్, మహేందర్,వడ్డగోని రామలింగం, పాలకూర రమేష్, మాదాసు నరేష్, గోదాల వెంకట్ రెడ్డి, గణేష్, తదితరులు పాల్గొన్నారు

# స్వస్థత పండుగలకు ఆహ్వానం... చైర్ పర్సన్ సన్మానించిన నాయకులు





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఫిబ్రవరి 27:** స్వస్థత పండుగల కూడికకు శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ ను నిర్వాకులు ఆహ్వానించారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ ను స్వస్థత పండుగ కూడికల నిర్వాహకులు పాస్టర్ మల్లెపాక తిమోతి, షారోన్ చర్చి పాస్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కలిసి కూడికలకు ఆహ్వానించారు. మహబూబాబాద్ పురపాలక సంఘ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన శ్రీమతి గూగులోత్ జ్యోతి – రమేష్ నాయక్ ను 24వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం మార్చి 1,2,3 తేదీల్లో స్థానిక NTR స్టేడియం లో JCGM వారు నిర్వహిస్తున్న "సువార్త స్వస్థత ప్రవచన పండుగలు" కు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించాలని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పాస్టర్లు ఎమ్మెల్యే, ఛైర్మెన్ గార్లను ఆహ్వానించి ఛైర్మెన్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ సల్వాది దిలీప్, పాస్టర్లు లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదరబోయిన యాకయ్య, కొత్త ఇంద్రారెడ్డి, ఆకుల నాగరాజు, మారేడి జనార్ధన్, బెజ్జం ఐలేష్, మాదరబోయిన విజయ్ కుమార్, గుంటి కార్తీక్, జక్కుల కార్తీక్ తదితరులు హాజరయ్యారు.

# ముగిసిన సర్పంచుల శిక్షణ తరగతులు

• ఏన్కూరు మండలం అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు శిక్షణ తరగతుల పాల్గొని సర్టిఫికెట్లను పొందడం జరిగింది.....

రేపల్లెవాడ సర్పంచ్ అజ్మీర సురేష్ నాయక్



**తొలి అక్షరం/ఏన్కూర్ ఫిబ్రవరి 27:** ఖమ్మం డి పీ ఆర్ సి నందు ఐదు రోజులుగా నూతన సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. గ్రామ సర్పంచులు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేయాలనే ఉద్దేశంతో ఈ శిక్షణను ప్రత్యేకంగా రూపొందించారు. గ్రామాభివృద్ధి, ప్రణాళికల సిద్ధం, గ్రామ సభల సమర్థవంతమైన నిర్వహణ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగంలో పారదర్శకత, గ్రామ ఖాతాల నిర్వహణ, సామాజిక ఆడిట్ విధానం, శుచిత్వ కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారి, విద్యుత్ సదుపాయాల మెరుగుదల, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ వంటి అనేక అంశాలపై అవగాహన కల్పించారు.శిక్షణలో భాగంగా సర్పంచులు తమ గ్రామాలలో ఎదురవుతున్న సమస్యలను వివరించి, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. అనుభవజ్ఞులైన శిక్షణ సిబ్బంది గ్రామ స్థాయిలో సమన్వయం, ప్రజల భాగస్వామ్యం, యువత పాత్ర, మహిళల భాగస్వామ్యం వంటి అంశాల ప్రాధాన్యతను వివరించారు. ఈ శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఏన్కూర్ మండలం అన్ని గ్రామ పంచాయతీ సంబంధించిన సర్పంచులు పాల్గొని శిక్షణ తరగతుల సర్టిఫికెట్లను ఏన్కూరు మండలం ఎం పి ఓ అధికారి జివిఎస్ చేతుల మీదుగా పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది



## నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్‌ని పరామర్శించిన నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కీ అశోక్ఇటీవల ప్రమాదవశాత్తు కాలికి గాయమైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్‌ని పరామర్శించిన మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, లావుడ్య తిరుమల్ చౌహాన్, కోశాధికారి కొల్లి సుబ్బారెడ్డి ఏ జి పి బండి శివకుమార్,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,ప్రశాంత్ తమ్మిశెట్టి సాంబయ్య, కంటే విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బంది జీతాలు అందజేసిన బంజరపల్లి సర్పంచ్ రమేష్ రాథోడ్



**తొలిఅక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరుపల్లి గ్రామం లో మొదటి సారిగా సిబ్బందికి జీతాలు చెక్కుల రూపంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ తరపునుంచి గ్రామ సిబ్బందికి నా చేతుల మీదగా జీతాలు అందించడం మరువలేని అనుభూతి మరియు మొదటిసారిగా గ్రామ పంచాయతీలకు నిధులను మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఉప సర్పంచ్ ఎర్ర సుజాత– రాజు పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్, మరియు సిబ్బందితో పాల్గొన్నారు.

## ఫాస్ట్ ఫుడ్ బిర్యానీ సెంటర్‌ని ప్రారంభించిన గర్దాసు విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 27;:** పుట్టల సాయి కావ్య దీక్ష పాస్ట్ ఫుడ్ 99/-రూపాయల బిర్యానీ సెంటర్ ని ప్రారంభించిన గర్ధాస్ విక్రమ్ సర్పంచ్ గ్రామస్తులకు మంచి నాణ్యత తో కూడిన రుచికరమైన ఆహారం అందించాలని గ్రామంలోని యువత స్వయంఉపాధిరంగంలో రానించి స్వశక్తి తో ఎదిగి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, గ్రామం లోని యువత స్వయం ప్రతిపతిన ఉపాధి పొందే అవకాశాలు వెతుకోని అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 1 వార్డ్ మెంబర్ పంది నాగలక్ష్మి రాజు 8 వార్డ్ మెంబర్ పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు , యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్,గ్రామ సీనియర్ నాయకులురాస వెంకటేష్ , రవ్వ నర్సింహా సింగన బోయిన జంగయ్య ఈర్లపల్లి మల్లయ్య, రాజన్న గారి రమేష్ నక్క వెంకటేష్,పుట్టల దానయ్య,చిన్నపాక సురేష్, మల్లశీ రమేష్ కోడారి వెంకటేష్ గ్రామ యువకులు ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

## కార్యకర్తలకు అండగా ఉంటా...



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 27:** పానగల్ 2వ డివిజన్ కు చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పాక శంకర్... వ్యవసాయ భూమిలో గల ట్రాన్సఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తో మరణించడంతో.... నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి . వారి భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలియచేసారు..కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటామని తెపియచేసారు.. స్థానిక కార్పొరేటర్ పెటిక యాదయ్య సిపిఎం నాయకులు హషం, తగుళ్ల ప్రదీప్, శాగటి రాములు వెంకన్న మైల యాదయ్య . ఆకునూరి . లక్ష్మయ్య . యాట శేఖర్ రెడ్డి. యాట సత్తి రెడ్డి . మంద . శివయ్య . . అంజయ్య యాదయ్య . పులి శివ . మల్లయ్య . పరుశురాములు . సింగం రాములు . వెలమ్ల. వీరయ్యలు వెంట ఉన్నారు.

# ఎన్.పి.ఆర్.డి ఆవిర్భావ దినోత్సవ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- పెన్షన్ పెంపు, బడ్జెట్లో నిధుల కేటాయింపు పెంపు కోసం ఉద్యమం
- ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్స్ సాధన కోసం ఉద్యమం
- ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం పోరాడాలి
- ఫిబ్రవరి 21-28 వరకు ఎన్ పి ఆర్ డి ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలు
- ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 27:** రామన్నపేట మండలం జనంపెల్లి కక్కిరేణి గ్రామంలో ఆవిరిభావ దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ జరిగిందివికలాంగుల పెన్షన్ పెంపు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధుల కేటాయింపులు పెంపు కోసం ఉద్యమాలు ఉద్రుతం చేస్తామని ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ హేచ్చరించారు. ఎన్ పి ఆర్ డి 16వ ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఈ రోజు రామన్నపేట మండలం జనంపెల్లి అక్కిరేణి గ్రామాలలో ఎన్ పి ఆర్ డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ ఆత్మగౌరవం, హక్కుల సాధన లక్ష్యాలతో 2010 ఫిబ్రవరి 21,22 తేదీల్లో ఎన్ పి ఆర్ డి ఏర్పడిందని అన్నారు. 2026 ఫిబ్రవరి 21-28 వరకు రాష్ట్ర వ్యాప్తంగా సంఘం ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారువికలాంగుల హక్కులను పరిరక్షణ కోసం పోరాడుతూనే, చట్టాలు, సంక్షేమ పథకాల అమలు కోసం. పోరాటాలు చేస్తుందని అన్నారు..దేశ వ్యాప్తశీగా వికలాంగులకు చట్టభద్ధంగా రావాల్సిన హక్కులను సాధించడానికి వికలాంగులను ఐక్యం చేస్తుందని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వికలాంగుల చట్టాలు, హక్కులను కలరస్తుందని అన్నారు. వికలాంగుల కోసం దేశవ్యాప్తంగా ఉన్న నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్, 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం వంటి వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో వికలాంగులకు అమలు అవుతున్న రిజర్వేషన్స్ ఎత్తివేయడానికి కుట్రలు చేస్తుందని అన్నారు. 15 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారిలో 15 శాతం మంది పని చేయడంలో అడ్డంకులు ఎదురుకుంటున్నారని అన్నారు. వైకాల్యం కలిగిన పిల్లలు 90 శాతం మంది పాఠశాలలకు హాజరు కావడం లేదని యునేస్కో పేర్కొన్నదని అన్నారు. ఐ ఎల్ ఓ లెక్కల ప్రకారం 386 మిలియన్స్ మంది కార్మికులు ఎదో ఒక రకమైన వైకాల్యం కలిగిన్నారని అన్నారు. నిరుద్యోగ వికలాంగులలో మూడింట రెండోంతుల మంది పని చేయాలనుకుంటున్నా పని దొరకడం లేదని అన్నారు. జనాభాలో నాలుగింట ఒక్కవంతు మంది గాయాలు, హింస కారణంగా వైకాల్యం సంభావిస్తుందని డబ్ల్యూహెచ్వో పేర్కొన్నదని అన్నారు. వికలాంగుల సంక్షేమనికి అమలు అవుతున్న పథకాలకు కేంద్ర ప్రభుత్వం నిధుల కోత విధిస్తుందని అన్నారు. 2026-27 వార్షిక బడ్జెట్లో కేవలం 1669.72 కోట్లు మాత్రమే కేటాయించిందని అన్నారు. నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం వలన వికలాంగుల చట్టాలు అమలు ప్రశ్నరతకంగా మారుతుందని అన్నారు. 2012 నుండి ఇందిరా గాంధీ జాతీయ పెన్షన్ పథకానికి నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న యాక్సెసబులు ఇండియా క్యాంపెయిన్ మోడీ ప్రచారం కోసం తప్ప వికలాంగుల కోసం కాదని అన్నారు. 95 శాతం ప్రభుత్వ కార్యాలయలు వికలాంగులు వినియోగించుకునేందుకు అనువుగా లేవని అన్నారు. సామూహిక ప్రాంతాలు వికలాంగులకు అందకుండా పోతుంటే కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం 49.5 శాతం మందికి ప్రభుత్వ పథకాలు అందడం లేదని అన్నారు. యు డి ఐ డి కార్డ్స్ జారీ చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు.

## తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు ఓరియంటేషన్ శిక్షణ

- ధ్రువపత్రాలను అందజేసిన ఎంపీడీవో యాసం లావణ్య





**తొలిఅక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 27:** వరంగల్ జిల్లా నెక్కొండలో తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో నిర్వహించిన గ్రామపంచాయతీ వార్డు సభ్యుల ఓరి యంటేషన్ శిక్షణ 23/02/2026నుండి 27/02/2026వరకు నిర్వహించిన, సందర్భంగా శిక్షణలో పాల్గొన్న ఉపసర్పంచ్ లకు వార్డు సభ్యులకు ధృవీకరణ పత్రాలను అందజేసిన ఎంపిడిఓ యాసం లావణ్య. నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్ప ంచ్ సింగం శ్రావణి-ప్రశాంత్, వార్డు సభ్యులు రావుల మధుకర్ రెడ్డి, మహ్మద్ అమీర్ చల్లా విష్ణు రెడ్డి ,భూక్యా రవి, మోటశీ మౌనిక-కృష్ణంరాజు, యాట శ్రావణి వినీత్, కందీక ఉమ- వెంకన్న, చొప్పరి జ్యోతి-శ్రీకాంత్ వివిధ గ్రామాల సభ్యులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

- జిల్లా ఈఎంఈ గుర్రపు భరత్ కుమార్



**తొలిఅక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఉన్నటువంటి 108 అత్యవసర అంబులెన్స్‌ను జిల్లా ఈ ఎం ఈ గుర్రపు భరత్ కుమార్ శు క్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన వాహనం లోని అన్న పరికరాలు, రిజిస్టర్లు, మెడిసిన్స్ అన్న క్షుణ్ణశీ గా తనిఖీ చేసి సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ,వారికీ వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, తగు సలహాలు సూచనలు అందిస్తూ మండల ప్రజలు 108 సేవలను వినియోగించుకోవాలని, అలాగే వచ్చే వేసవి ని దృష్టిలో ఉంచుకొని ప్రతి అంబులెన్స్ లో డ్రగ్ చిల్లర్ ను అందుబాటులో ఉంచుతున్నట్టు ఆయన తెలిపారు. స్థానిక అంబులెన్స్ సిబ్బంది ఈ ఎం టి ఉపేందర్ పైలట్ శివాజీ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 27:** రామన్నపేట మండలం జనం పెల్లి గ్రామానికి చెందిన నక్క మల్లయ్య కుమారుడు నవీన్ వివాహము జరగగా అట్టి వివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు దుబ్బాక పావని శ్రీధర్ ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ వార్డు మెంబర్లు నక్క రాణి రాములు నల్ల సైదులు నాయకులు అనంతోజు రాజు బీరం రాంరెడ్డి రేముడాల వెంకన్న మల్లెబోయిన కృష్ణ ఎర్రబోయిన సత్తయ్య చొప్పరి ఉప్పి పోషబోయిన నాగరాజు మల్లయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్

**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 27:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన మిలటరీ రిటైర్డ్ ఉద్యోగి అయిన వంటెపాక ముత్తయ్య కుమారుడు అయిన ధనేష్ - మౌనిక ల వివహా మహోత్సవ వేడుకలో పాల్గొని నూతనవధువరులను అశ్వీర్వదించిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హన్మకొండ నూతన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్‌కి శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హన్మకొండ నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్ ఐఏయస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి,సీనియర్ కాంగ్రేసు నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కలెక్టర్ ను కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...చాహత్ బాజ్ పాయ్ హనుమకొండ కలెక్టర్‌గా నియామకం కావడం మాకు చాలా సంతోషం గా ఉందన్నారు. అలాగే జీడబ్ల్యూఎంసీ కమిషనర్‌గా అదనపు భాద్యతలు ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేయడం నగర ప్రజలకు ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. హన్మకొండ నూతన కలెక్టర్ గా రావడం చిరునవ్వులతో ప్రజలతో మమేకమై వారి సమస్యలను నెవధానంగా అర్థం చేసుకుని వాటిని పరిష్కార చేయడం మరెవ్వరు సాటి రాలేరు అని బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

## నిట్ స్ప్రింగ్ స్ప్రిలో సందడి చేసిన హీరో నిఖిల్ సిద్ధార్థ

- ప్రధానంగా నిలిచిన 'డైరెక్టర్స్ కట్'



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** స్ప్రింగ్ స్ప్రి ఈవెంట్లో భాగంగా రోజంతా ఆకట్టుకున్న కార్యక్రమాల్లో "డైరెక్టర్స్ కట్" ప్రధానంగా నిలిచింది. ప్రముఖ దర్శకుడు శైలేష్ కొలను పాల్గొని సినిమా సృష్టి ప్రక్రియ,ఉత్కంఠభరిత కథన నిర్మాణం,పాత్రల రూపకల్పన, కళాత్మ కత-వాణిజ్య విజయాల మధ్య సమతుల్యత వంటి అంశాలపై వివరిం చారు. విద్యార్థులతో జరిగిన ప్రశ్నోత్తరాలు ఆసక్తికరంగా సాగాయి. సందడి చేసిన 'స్వయంభు' చిత్ర బృందం త్వరలో విడుదల కానున్న స్వయంభు చిత్ర బృందం క్యాంపస్ ను సందర్శించింది. నటనలో భావోద్వే గాలు, ఛాయాగ్రహణ సవాళ్లు, కథనరూ పకల్పనపై వారు అనుభవాలను పంచుకు న్నారు. పరిశ్రమ ప్రతినిధి సందేశంలో భాగంగా డిజిటల్ మాధ్యమ రంగానికి చెందిన ఫ్లాష్ షూట్ సంస్థ ప్రతినిధి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సృజనాత్మక రంగాల్లో అవకాశా లు, సాంకేతికత ఆధారిత మాధ్యమాల పెరుగు దలపై అవగాహన కల్పించారు. సాహిత్య-సాంస్కృతిక కార్యక్రమాలు సాహిత్య వేదికలో కవిత్వం, కథనాలు, వక్తృత్వ ప్రదర్శనలు జరిగాయి. వీధి నాటకాలు, తక్షణ నాటక పోటీలు ఆకట్టుకున్నాయి. ట్రెజర్ హంట్, పర్యావరణ అవగాహన కార్యక్రమా లు విద్యార్థుల భాగస్వామ్యాన్ని పెంచాయి. సాయంత్రం గాన కార్యక్రమంతో ఉత్సవం ఉల్లాసంగా సాగింది. స్ప్రింగ్ -2026 తొలి రోజు వైవిధ్యభరిత కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమై,రాబోయే వేడుకలకు బలమైన శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఫేస్ పెయింటింగ్, సృజనాత్మక ఈవెంట్లు ఆకట్టు కున్నాయి. **స్ప్రింగ్ స్ప్రి ఈవెంట్లో విద్యార్థులతో చిట్ చాట్** ప్రముఖ హీరో నిఖిల్ సిద్ధార్థ నిట్ లో సందడి చేశారు. స్ప్రింగ్ స్ప్రి 2026 లో భాగంగా నిట్ కు అతిథిగా వచ్చిన నిఖిల్ సిద్ధార్థ ఈ సందర్భంగా విద్యార్థుల్లో జోష్ నింపారు. నిఖిల్ సిద్ధార్థ కథానాయకుడిగా భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్ ఇండియా పీరియాడికల్ యాక్షన్ డ్రామా చిత్రం 'స్వయంభూ. ఈ టీమ్ నిట్ విద్యార్థులతో చిట్ చాట్ చేసింది. భవిష్యత్ లక్ష్యాల మీద అవగాహన ఉండాలని,విజయం సాధించాలంటే అత్యంత జాగ్రత్తగా కెరీర్ ను మలచుకోవాలని సూచించారు. అనంతరం తాను నటిస్తున్న స్వయంభూ చిత్ర విశేషాలను వారితో పంచుకున్నారు .10వ శతాబ్దపు యోధుని నేపథ్యంలో సాగే ఈ చిత్రం 2026, ఫిబ్రవరి 13 న విడుదల కానుంది అని చెప్పారు. సంయుక్త మీనన్,నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీత మందించగా,ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు.

## అపరిస్కృతముగా ఉన్నసమస్యలను పరిష్కరించాలి: 15వ వార్డు కౌన్సిలర్ బానోత్ బాబు



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఫిబ్రవరి 27:** వార్డులో పేరుకుపోయిన అపరిస్కృతముగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వార్డు కౌన్సిలర్ బానోత్ బాబు కోరారు. శుక్రవారం పురపాలక సంఘ పరిధిలోని 15వ వార్డు పరిధిలోని గిరిప్రసాద్ నగర్ ఆర్ టి సి కాలనీ సుందరయ్య నగర్ బి టి ఆర్ నగర్ రెడ్యా నాయక్ కాలనీలలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ బానోత్ బాబు మున్సిపల్ ఆఫీస్ సానిటరీ సెక్షన్ అధికారి కరుణాకర్ మున్సిపల్ వార్డు ఇన్చార్జి కృష్ణ తో స్థానిక ప్రజలు అందరూ కలిసి కాలనీలలో ఉన్నటువంటి సమస్యలను వార్డు కౌన్సిలర్ బానోత్ బాబు సారథ్యంలో వార్డులో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడానికి వార్డు మొత్తం ప్రతి కాలనీలో ప్రతి గల్లీలో ఉన్న సమస్యలను అధికారులను వెంటపెట్టుకొని తిప్పి అధికారుల దృష్టికి తీసుకువచ్చి, అధికారులతో మాట్లాడుతూ 15 వార్డులోని ప్రజలు పేద ప్రజలు ఈ వార్డులోని కాలనీలన్నీ కూడా పోరాటాల ద్వారా నిర్మించబడినవని ఈ కాలినీలలో అనేక సమస్యలు రోడ్లు డ్రైనేజీ తో పాటుగా రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు ఖాళీ స్థలాలలో పేరుకుపోయిన చెత్త పిచ్చి మొక్కలను తక్షణమే తొలగించడానికి కావలసిన జెసిబి, డోజర్లతో మున్సిపాలిటీ సిబ్బందినీ ఏర్పాటుచేసి స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. లిఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు, గిరి ప్రసాద్ నగర్ శాఖ కార్యదర్శి నలమాస వెంకన్న కాలనీ గౌరవ అధ్యక్షులు బొమ్మెర నాగేష్ కందుకూరి విశ్వనాథం నాగర బోయిన మధు మెట్టు నరేష్ భూపతి సీతారాములు నాయకులు ఆనందం ఆకుల శేఖర్ దామర మల్లేశం సింగిరెడ్డి శ్రీకాంత్ ఆర్ టి సి కాలనీ పెద్దలు పట్టాభి లక్ష్మయ్య, చంద్రకర్ రెడ్డి సి ఎస్ ఎన్ రెడ్డి, ఎండి నాభి సుందర్ రావుల ఉపేందర్ రెడ్డి, భాస్కర్ కిషన్, సుందరయ్య నగర్ పెద్దలు సిపిఎం పార్టీ మాజీ వార్డ్ నెంబర్ భూక్య భీమ్ సింగ్ మాజీ వార్డ్ నెంబర్ వెంకట్, పార్టీ సభ్యులు బానోత్ విజయ్, లాలు, బలరాం, బాబు బి టి ఆర్ నగర్ కాలనీ దుంప బద్రాసి గారు రాపోలు ఐలయ్య, బోసు ఉపేందర్, మేకల వీరేష్, రెడ్యా నాయక్ కాలనీ పెద్దలు ఆదిల్, నాలబాల సురేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం గ్రామ వార్డు సభ్యులకు శిక్షణా సర్టిఫికెట్ల ప్రదానం

**తొలి అక్షరం/కొడకండ్ల ఫిబ్రవరి 27:** మండలంలోని రామన్నగూడెం గ్రామ అభివృద్ధి పథంలో మరో ముందడుగు పడింది. గ్రామ పాలనపై అవగాహన కల్పించేందుకు వార్డు సభ్యులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో భాగంగా మండల వీణా గారి ఆదేశాల మేరకు, రామన్నగూడెం పంచాయతీ కార్యదర్శి కోమలత గారి చేప్రతినిధులం దరికీతుల మీదుగా వార్డు సభ్యులకు శిక్షణా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం యొక్క శిక్షణ లక్ష్యం గ్రామ పాలనలో పారదర్శకత, ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరవేయడం మరియు ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారం. అలాగే సర్పంచ్ మరియు వార్డు సభ్యుల సమన్వయంతో రామన్నగూడెం గ్రామాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని, గ్రామ ప్రగతి కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రజా పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



# డ్రైవర్ల కంటి చూపు బాగుంటేనే రోడ్డు ప్రమాదాలను నివారించగలం

## ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** డ్రైవర్ల కంటి చూపు బాగుంటే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమ ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్'ఆలైవ్ రెండవ విడతలో వరంగల్ ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో ములుగు రోడ్డులోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక రిజినయన్ ఐ హస్పటల్,శరత్ ఐ హస్ప టల్,కీర్తి హాస్పటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోని కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరానికి సుమారు నాలుగు వందలకు పై ఆటో డ్రైవర్లు కంటి పరీక్షలు నిర్వహించుకోగా,మూడు వందలకుపై డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేయడం జరిందిి. ఈ సందర్భంగా పోలీస కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఆరైవ్'ఆలైవ్ ప్రారంభించడం జరిగిందని. రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర కీలక మని, ముఖ్యంగా వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్రజలను తరలించే ప్యాసింజర్ వాహనాలకు చెందిన డ్రైవర్లు తమ కంటి చూపుపై మరింత శ్రద్ధ వహించాలని, పబ్లిక్ ట్రాన్స్పోర్టు వాహనాల్లో ప్రయాణించే ప్రయా ణికులను వారి గమ్య స్థాలను క్షేమంగా చేరవేయాల్సిన బాధ్యత డ్రైవర్లపై వుందని, ముఖ్యంగా కంటిచూపుతో బాధపడేవారు వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అస్కారం అధికమని, రోడ్డు ప్రమాదాల నివారణకై డ్రైవర్లు సైతం నిరంతం కంటి పరీక్షలు నిర్వహించుకోవడం క్షేమకరమని, అదే విధంగా కంటి చూపు బాగుంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలను గుర్తించడం ద్వారా సురక్షి తంగా డ్రైవింగ్ చేయగలమని పోలీస్ కమిషనర్ తె లియజేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత,ట్రాఫిక్ అదనపు డిసిపి ప్రభా కర్ రావు, ఏసిపిలు సత్యనారయణ, నర్సింహ రావు, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సుజాత, సీతా రెడ్డి, వెంకన్న, మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ కరుణాకార్, డాక్టర్లు శ్రీదేవి, డా.దిలిప్, రంజన్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుబేదారి సీఐ రంజిత్ కుమార్‌ను సస్పెన్షన్ చేయాలని డిమాండ్

• ప్రజాసంఘాల జేఏసీ



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** సుబేదారి సీఐ రంజిత్ కుమార్ ను వెంటనే సస్పెండ్ చేసి భూ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్, తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సంఘీ ఏలేందర్,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవి,సీపీయూ ఎస్ఐ ఉమ్మడి జిల్లా కార్యదర్శి గడ్డం శరత్,మహిళా నాయకురాలు సింగారపు అరుణ మాట్లాడుతూ...కాజీపేట మండలం హంటర్ రోడ్ శాయంపేట సర్వే నంబర్ 306/బి లో ఆడేపు రాజేష్ కుటుంబానికి చెందిన 564 గజాల భూమిని రిటైర్డ్ ఆర్డీవో సురేందర్ రెడ్డి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్ కు వెళ్లిన బాధితులను సీఐ అమర్యాదగా ప్రవర్తించి బెదిరించాడని,మళ్లీ భూమి తమదని చెబితే నిర్బంధ చట్టం కింద కేసు పెడతామని హెచ్చరించాడని తెలిపారు.సురేందర్ రెడ్డిని అరెస్టు చేసి, సీఐపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవితకు వినతిపత్రం సమర్పించారు.విచారణ చేసి చర్యలు తీసు కుంటామని డీసీపీ హామీ ఇచ్చారనితెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది కలకోటి మహేందర్,దామెరకొండ కొమరయ్య,అంకేశ్వర రామచందర్ రావు,బెజ్జంకి ఏకాంబర చారి,మోరే రంజిత్,మంద నవీన్,వేల్పుగొండ నర్సింగరావు,ఆడేపు రాజేష్,బిక్షపతి పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**తొలి అక్షరం/కొడకండ్ల ఫిబ్రవరి 27 :** కొడకండ్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి గారు విచ్చేసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు కలిపి రూ. 12,10,116/- విలువైన కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గారు పంపిణీ చేశారు. అదేవిధంగా, 45 మంది లబ్ధిదారులకు రూ. 18,00,000/- విలువైన సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు.







ఆడపిల్లల వివాహ సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణలక్ష్మి షాది ముబారక్ పథకం ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. అలాగే అనారోగ్య సమస్యలు, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో సీఎం సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, వేగవంతంగా సహాయం అందేలా అధికారులు కృషి చేయాలని సూచిస్తూ, ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.లబ్ధిదారులు తమకు అందిన ఆర్థిక సహాయంపై సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్, మండల అధ్యక్షులు సురేష్ నాయక్, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, వివిధ గ్రామ సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, సంబంధిత అధికారులు, మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కొడకండ్ల గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్




**తొలి అక్షరం/కొడకండ్ల ఫిబ్రవరి 27 :** మండలంలోని జవ్వాజి రాములు ఆకాలమరణం చెందగా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించి, అన్ని వేళలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించినారు. ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మసురం రవిందర్,ఇావీజ డైరెక్టర్ బత్తుల వెంకన్న , వార్డు మెంబర్ కోమ్ము సరోజన , ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు రాయపురం ఉప్పలయ్య, సీనియర్ నాయకులు గొల్లపల్లి దేవేందర్ ,అందే ఎల్లయ్య, కట్ట నర్సయ్యజవ్వాజి సాయిబాబు స్కైలాబ్, ఎల్లంల కిష్టయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తేజస్వి హైస్కూల్‌లో అలరించిన సైన్స్ ఎక్స్ పో




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ ప్రశాంత్ నగర్ లోని తేజస్వి (సీబీఎ స్ఈ) హైస్కూల్లో నిర్వహించిన సైన్స్ ఎక్స్పో ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. చిన్నారులు తమ చిట్టి చేతులతో ఆవిష్కరించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులు, నమూనాలు సందర్శకులను అలరించాయి.సైన్స్ మానవ జీవితానికి ఎంత ఉపయోగకరమో తెలియజేసే విధంగా పర్యావరణ పరిరక్షణ,పునర్వినియోగ శక్తి వనరులు,స్మార్ట్ సిటీ నమూనాలు,వ్యవసాయ సాంకేతికత తదితర అంశాలపై విద్యా ర్థులు సృజనాత్మక ఆవిష్కరణలను ప్రదర్శించారు.ప్రతి ప్రాజెక్టు వెనుక ఉన్న ఆలోచనను విద్యార్థులు స్పష్టంగా వివరిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన ఈ సైన్స్ ఎక్స్పోకు తల్లిదండ్రులు,ఇతర పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.విద్యార్థుల సృజనాత్మకతను అభినందించిన సందర్శకులు ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ శాస్త్రవేత్త లను తీర్చిదిద్దుతాయని అభిప్రాయపడ్డారు.పాఠశాల యాజమాన్యం ప్రిన్సిపల్ చంద్రశేఖర్,వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.విద్యార్థులను ప్రోత్సహిస్తూ,శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందంజలో నిలవాలని విద్యార్థులకు సూచించారు.సహకరించిన విద్యార్థి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కలెక్టర్‌ను కలిసిన వైస్ చైర్మన్ సోమయ్య



**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో ఫిబ్రవరి 27:** జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ను పురపాలక సంఘ వైస్ చైర్మన్ సుర్నపు సోమయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సంయుక్త కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ చాంబర్లో నూతనముగా జిల్లా కలెక్టర్ గా బదిలీపై వచ్చిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పురపలక సంఘ వైస్ చైర్మన్ సుర్నపు సోమయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

# రామన్నగూడెం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**తొలి అక్షరం/కొడకండ్ల ఫిబ్రవరి 27 :** మండలంలోని రైతు వేదికలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా రామన్నగూడెం గ్రామానికి చెందిన శీల యాకయ్య గారి కుమార్తె వివాహానికి కళ్యాణ లక్ష్మి చెక్కును మరియు కునుసోత్ విమల గారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ కునుసోత్ యాకుబ్ నాయక్ , ఉప సర్పంచ్ కునుసోత్ సోమ్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు జీట్టబోయిన సోమన్న యాదవ్, వార్డు మెంబర్లు లక్పతి, రెడ్యా, రత్తయ్య, విమల, శీల మంగమ్మ. గ్రామ నాయకులు బాకీ సోమయ్య, రాయుడు, బట్టమేకల రమేష్ మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ వెంకటేష్



**తొలి అక్షరం/నడికూడ, ఫిబ్రవరి 27:** మండలంలోని ముస్త్యాల పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ శుక్రవారం రోజున భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇండ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దొంతుల కరుణాదేవి ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సీఈఓగా పదోన్నతి పొందిన సరిత మేడంకు సన్మానం




**తొలి అక్షరం/కొడకండ్ల ఫిబ్రవరి 27 :** జనగామ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోగా పనిచేస్తూ సీఈవోగా పదోన్నతి పొందిన సరిత మేడం ను శుక్రవారం కొడకండ్ల మండల పరిషత్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో సన్మానించారు. వార్డు సభ్యుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరైన ఆమెను స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ తదితరులతో కలిసి సురేష్ నాయక్ సరిత మేడంను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ గతంలో కొడకండ్ల ఎంపీడీవో గా పనిచేసిన సరిత మేడం కొడకండ్ల మండల అభివృద్ధికి ఏనలేని కృషి చేయడం జరిగిందని, విధుల పట్ల అంకితభావం తో పనిచేసే ఆమె సీఈవోగా పదోన్నతి పొందడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం కొడకండ్ల ఎంపీడీవో గా పని చేస్తూ డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన నాగ శేషాద్రి సూరిని కూడా సురేష్ నాయక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మార్గం వంశీకృష్ణ, అందే అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ అభివృద్ధి ప్రదాత: భువనగిరి శాసనసభ్యులు



**తొలి అక్షరం :వలిగొండ, ఫిబ్రవరి 27:** భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో గోల్నేపల్లి గ్రామం పెద్దబావి గూడంకి (NRGES )నుండి 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్ కు గ్రామ సర్పంచ్ చిన్నంశెట్టి రాణి మధు గార్లు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ వెల్దండ కృష్ణ రెడ్డి,వార్డు మెంబర్స్ అవుశెట్టి పాండు, గండికోట సంధ్య నర్సింహా, గ్రామ కార్యదర్శి అండాలు,మరియు, మాజీ సర్పంచ్ గూడూరు శివ శాంతి రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ మంగళరాపు వెంకట్ రెడ్డి, గూడూరు బలవంత్ రెడ్డి,వడిచర్ల మల్లేష్, మంగళరాపు సుధాకర్ రెడ్డి,జోగు బిక్షం, పొలాగోని నర్సింహా,బిట్ల ఉపేందర్ రెడ్డి,మంగళరాపు సుభాష్ రెడ్డి,కలకూరి స్వామి, మంత్రి శివ మరియు తదితరులు పాల్గొన్నారు

# క్రీడారంగంలో యువత సత్తా చాటాలి

- క్రీడారంగంలో ఎదిగేందుకు సహకారం అందిస్తా
- విజేతలకు ట్రోఫీలు బహుమతులను అందజేసిన
- రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షుడు సదర్ శీను పిలుపు





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 27:** క్రీడారంగంలో రాణించేందుకు ప్రోత్సాహకంగా తన వంతు సహాయ సహకారం ఎల్లవేళలా అందిస్తానని రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షుడు సదర్ శీను అన్నారు. బైర్కాన్ పల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా దాతల సహకారంతో బిపిఎల్ సీజన్ 7 ఛాంపియన్స్ టోర్నమెంట్ నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్‌లలో జట్లు హోరాహోరీగా పోటీపడి ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షుడు సదర్ శీను హాజరై... అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందిస్తూ... గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభకు ఇలాంటి పోటీలు మంచి వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయిలకు ఎదిగి ఉత్తమ క్రీడాకారులుగా గుర్తింపు పొందాలని విద్యార్థులకు సూచించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని చెప్పారు. యువత క్రీడారంగంలో ముందుకు రావడానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని స్పష్టం చేశారు. బైర్కాన్ పల్లి గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి క్రీడాకారులు వెలువడాలని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. యువతలో దాగివున్న ప్రతిభ వెలికి తీసేందుకు గొప్ప వేదికగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శమంత యాదయ్య, బి శివ యాదవ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చలో సెక్రటేరియట్...

**ఆరాంఘర్ నుండి సెక్రటేరియట్ వరకు న్యాయవాదుల పాదయాత్ర**

**న్యాయవాదులకు రక్షణ చట్టం తేవాలని పాదయాత్రలో గట్టిగా నినదించిన న్యాయవాదులు**

**న్యాయవాదుల పాదయాత్రకు సంఘీభావం తెలిపి పాదయాత్రలో పాల్గొన్న షాద్ నగర్ న్యాయవాదులు**

**న్యాయవాదులపై దాడులు అరికట్టి న్యాయవాద రక్షణ చట్టం తేవాలి**

**పాదయాత్రకు సంఘీభావం తెలిపిన పలు బార్ అసోసియేషన్ల న్యాయవాదులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 27:** న్యాయవాదులపై దాడులు అరికట్టాలని, న్యాయవాదులపై జరుగుతున్న వరుస హత్యలపై ఆందోళన చెందుతూ న్యాయవాదులకు రక్షణ చట్టం తేవాలని అలంపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు చలో సెక్రటేరియట్ పాదయాత్రకు పిలుపునిచ్చి కొనసాగిస్తున్న పాదయాత్ర ఈరోజు ఆరాంఘర్ నుండి సెక్రటేరియట్ వరకు కొనసాగింది. ఈ పాదయాత్ర కార్యక్రమానికి షాద్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్వ వేణుగోపాలరావు, ప్రధాన కార్యదర్శి గుండుబావి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు చీపిరి చంద్రశేఖర్ యాదవ్, మాజీ కోశాధికారి సిహెచ్ శ్రీనివాసమూర్తి, సహ కార్యదర్శి అంతారం నరసింహులు, లైబ్రరీ సెక్రటరీ బొమ్మగల్ల రమేష్, కోశాధికారి లింగం గౌడ్, లేడీ రిప్రజెంటేటివ్ కోటి జయమ్మ, మహిళా న్యాయవాదులు టంగుటూరి శ్వేత, మాత శ్రీ జానకమ్మ, నిషితా రెడ్డి, న్యాయవాదులు దొడ్డి శ్రీనివాస్, సాధక్, గుండు శ్రీశైలం, గంతలనాగరాజు, డ్యాగ శంకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బేరి శ్రీనివాస్, గంజాయి నర్సింలు, వినయ్ గౌడ్, ఎమ్మె సంతోష్ లు సంఘీభావం తెలిపి ఆరాంఘర్ నుండి సెక్రటేరియట్ వరకు విజయవంతంగా పాదయాత్ర నిర్వహించి న్యాయవాదుల రక్షణకై న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలని నినదించారు. ఈ పాదయాత్రలో వివిధ బార్ అసోసియేషన్ ల న్యాయవాదులు పాల్గొని పాదయాత్రకు తమ సంఘీభావం ప్రకటించి ఆరాంఘర్ నుండి సెక్రటేరియట్ వరకు పాదయాత్ర కొనసాగించి న్యాయవాదులకు రక్షణ చట్టం తేవాలని సెక్రటేరియట్ వద్ద నినాదాలు చేశారు.

# హనుమంతుడు భక్తి,బలం, ధైర్యం మరియు నిస్వార్థ సేవకు ప్రతీక

**లక్ష్మీదేవిపల్లి గ్రామంలో హనుమాన్ మరియు బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం**

**పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 27:** హనుమంతుడు భక్తి,బలం,ధైర్యం మరియు నిస్వార్థ సేవకు ప్రతీక,ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగే సాహసం హనుమంతుడి ప్రత్యేకతని శత్రువుల మధ్యలోనూ నిర్భయంగా ప్రవేశించి తన కర్తవ్యాన్ని పూర్తి చేయడం ఆంజనేయ స్వామి గొప్పతనమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. కొందుర్గు మండలంలోని లక్ష్మీదేవి పల్లి(కొండోనుబావుల) గ్రామంలో నూతన గణపతి, అభయాంజనేయ, శివాలయ, రామాలయ,నవగ్రహ,ధ్వజస్తంభ, నాగదేవత,మరియు నాభిశిల బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించారు గ్రామస్తులు. విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు జడ్పిటిసి తనయుడు ఎగిర రామకృష్ణ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహాదేవపూర్ రవీందర్ రెడ్డి,లక్ష్మీదేవి పల్లి సర్పంచ్దామోదర్, విశ్వనాధ్పూర్ సర్పంచ్ శ్రీలతరాములు,వెంకిర్యాలరా మాజీ సర్పంచ్ గోవింద్, చెరుకుపల్లి మాజీ సర్పంచ్ ప్రేమ్ కుమార్,నాయకులు,ప్రశాంత్, గోపాల్,రమేష్, నర్సిములు, ఊసయ్య, సత్యం,గూడెం చెన్నయ్య,భ్యాగారి రవి,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శక పాలనకు శిక్షణతో నూతనోత్సాహం

**నూతన సర్పంచులకు మార్గదర్శకంగా నిలిచిన శిక్షణా తరగతులు**

**శిక్షణతో సేవా స్ఫూర్తి మరింత పెరిగింది: వెలిజర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 27:** గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని వెలిజర్ల గ్రామ సర్పంచ్ బాబు నాయక్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలోని స్వర్ణ భారత్ ట్రస్టో గత ఐదు రోజులుగా నిర్వహించిన సర్పంచ్‌ల శిక్షణ తరగతులు శుక్రవారం ముగిసింది. శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా వెలిజర్ల సర్పంచ్ ఆర్. బాబు నాయక్‌తో పాటు మండలంలోని పలువురు సర్పంచులు పాల్గొని ధ్రువపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన బాబు నాయక్... గ్రామ పరిపాలనలో సర్పంచుల పాత్ర,పంచాయతీ నిధుల వినియోగం తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ పాలనను పారదర్శకంగా, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఇది మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. శిక్షణలో పంచాయతీల నిర్వహణ విధానం, తీర్మానాల ప్రక్రియ, నిధుల వినియోగంలో పాటించాల్సిన నియమాలు,ప్రజలకు అందించే సౌకర్యాలపై విశదీకరణ ఇచ్చినట్లు తెలిపారు. తమ బాధ్యతల నిర్వహణలో తీసుకోవాల్సిన మెలకువలపై అనేక కీలక అంశాలు తెలుసుకున్నామని వారు చెప్పారు. గ్రామాల అభివృద్ధి దిశగా సమన్వయంతో ముందుకు సాగుతామని సర్పంచులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కొత్తూరు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్‌కు శిక్షణ ప్రశంసా పత్రం అందజేసిన అధికారులు

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 27:** ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సారథ్యంలో గ్రామ పరిపాలనలో కీలకమైన సర్పంచులకు 5 రోజుల పాటు శిక్షణ నిర్వహించడం ఎంతో శుభ పరిణామమని గ్రామ పరిపాలనలో సర్పంచి పాత్ర ఎంతో కీలకమని, గ్రామాభివృద్ధికి శిక్షణ ఎంత దోహదపడుతుందని కొత్తూరు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జగన్ మాట్లాడుతూ..ఇటీవల కొత్తగా ఎన్నికైన సర్పంచులకు పల్లెపాలన, పంచాయతీరాజ్ చట్టం తదితర అంశాలపై తర్ఫీదు గ్రామ పరిపాలనకు ఎంతో జ్ఞానోదయం కలిగిందని చెప్పారు. సర్పంచులు 5 రోజుల పాటు ఉండేందుకు భోజన, వసతి సౌకర్యాలను మెరుగ్గా ఏర్పాటు చేశారు. పల్లె పరిపాలనలో గ్రామాల సర్పంచుల పాత్రపై ప్రజలకు జవాబుదారీగా వ్యవహరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు సర్పంచులు కృషి చేయాలని సూచించారని, శిక్షణను ఐదేళ్లకు సరిపడా రాజకీయ అనుభవజ్ఞంగా మేధావులుగా తర్ఫీదును ఇవ్వడం ఎంతో శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర

- సర్పంచుల శిక్షణ కేంద్రంలో పాల్గొని తన అనుభవాలను పంచుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 27:** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమైనది అన్ని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. ముచ్చింతల్ స్వర్ణ భారతిట్రస్ట్ లో షాద్ నగర్ నియోజకవర్గం లోని సర్పంచులకు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై నూతనంగా ఎన్నికైన సర్పంచులతో తన అనుభవాలను పంచుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక వనరుల సమర్థ వినియోగం,పారిశుద్ధ్యం మరియు మౌలిక వసతుల ఏర్పాటులో ముందుండి ప్రజలను మెప్పించి మరింత ఉన్నత పదవులకు చేరుకోవాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉన్నత అధికారులు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆశయాలు నెరవేర్చండి మల్లురవి షాద్‌నగర్ మున్సిపల్‌కు పిలుపు

**కాంగ్రెస్ విజయాన్ని బలపరిచిన ఎమ్మెల్యే శంకర్‌కు మల్లురవి అభినందాలు**

**నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి**

**షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ తదితర కౌన్సిలర్లను సూచన**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 27:** ఎన్నికల్లో ప్రజా ఆశీర్వాదంతో గెలుపొందిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు తదితర పాలకవర్గాలు చిత్తశుద్ధితో పనిచేసే ప్రజల మన్ననలు పొందాలనినాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సూచించారు. శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నూతన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్, తదితర కౌన్సిలర్లకు అభినందనలు తెలియజేస్తూ శాలువాలతో సన్మానించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో వీరిని అభినందిస్తూ భవిష్యత్తులో మరింత రాణించాలని ఆశీర్వదించారు. ఈరోజు చిత్తశుద్ధితో పనిచేస్తేనే ఎమ్మెల్యే శంకర్ అయ్యాడని తాను ఎంపీ అయ్యానని తనలాంటి వారు ఎందరో కాంగ్రెస్ సైనికులు ప్రజాసేవలో తరిస్తున్నారని డాక్టర్ మల్లు రవి స్పష్టం చేశారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని మల్లురవి సూచించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని బలపరిచి విజయం చేకూర్చాలని దీనిని వమ్ము చేయకుండా ప్రజలు పెట్టుకున్న ఆశలను నెరవేర్చేందుకు మున్సిపాలిటీ పాలకవర్గం చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లతోపాటు కౌన్సిలర్లు మురళీమోహన్ అప్పి, రాజు నాయక్, దిలీప్, ముబారక్ అలీ ఖాన్, సాదిక్ తదితరులను శాలువాలతో ఎంపీ మల్లు రవి సన్మానించారు. మున్సిపాలిటీ పాలకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీకి బహుమతిగా అందజేసినందుకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఎంపీ మల్లురవి ప్రత్యేకంగా అభినందించారు. చైర్మన్ బెల్లయ్య నాయక్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమో హన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, జంగ నరసింహా, రవి గుప్తా, జీవి శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ కేసులో కేజ్రీవాల్, సిసోడియాకు క్లీన్ చిట్

- నిర్దోషులుగా ప్రకటించిన రౌస్ అవెన్యూ కోర్టు
- దేశవ్యాప్తంగా 'ఆప్' శ్రేణుల సంబరాలు..ఉప్పల్‌లో విజయోత్సవం




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఫిబ్రవరి27:** ఢిల్లీ మద్యం విధానం (లిక్కర్ కేసు)లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అగ్రనేతలు,మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్,మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు భారీ ఊరట లభించింది.ఈ కేసులో తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు వీరిద్దరితో పాటు మరో 23 మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ 'క్లీన్ చిట్' ఇచ్చింది. రాజకీయంగా ఎంతో ఉత్కంఠ రేపిన ఈ కేసులో కోర్టు తీర్పు వెలువడటంతో దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. **సత్యమే గెలిచింది:** కోర్టు తీర్పుపై ఆప్ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి.నిజం నిలకడ మీద తెలుస్తుందని ఈ తీర్పుతో మరోసారి రుజువైంది.రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మా నేతలపై తప్పుడు కేసులు పెట్టారు అని పార్టీ ముఖ్య నాయకులు పేర్కొన్నారు. న్యాయవ్యవస్థపై తమకు ఉన్న నమ్మకం గెలిచిందని, ఇది ప్రజల విజయం అని వారు అభివర్ణించారు. **ఉప్పల్‌లో ఘనంగా సంబరాలు:** కోర్టు తీర్పును పురస్కరించుకుని ఉప్పల్ ప్రాంతంలో ఆప్ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఉప్పల్ ఎక్స్ కన్వీనర్ బంజాపల్లి సుధా రాణి ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీగా తరలివచ్చి స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా సుధా రాణి మాట్లాడుతూ..కేజ్రీవాల్, సిసోడియాల నిజాయితీని కోర్టు ధృవీకరించిందని, ఇకపై మరింత రెట్టింపు ఉత్సాహంతో ప్రజా సేవలో పాల్గొంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నేతలు,స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

# భారత్‌పై ఆస్ట్రేలియా విజయం

ఆస్ట్రేలియా మహిళల జట్టు భారత్‌పై వరుసగా రెండో విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్‌తో ఓవల్ వేదికగా జరిగిన రెండో వన్డేలో ఆసీస్ 5 వికెట్ల తేడాతో నెగ్గింది. భారత్ నిర్దేశించిన 252 పరుగుల టార్గెట్‌ను ఆస్ట్రేలియా 36.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. జార్జియా వోల్ (101 పరుగులు) సెంచరీతో అదరగొట్టగా, ఫోబి లిచీఫీల్డ్ (80 పరుగులు) రాణించింది. భారత్ బౌలర్లలో కాశ్వీ గౌతమ్, దీప్తి శర్మ చెరో 2, క్రాంతి గౌడ్ 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లోల 9 వికెట్లకు 251 పరుగులు చేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (51 పరుగులు), ఓపెనర్ ప్రతికా రావల్ (52 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. స్మృతి మంధాన (31 పరుగులు), కాశ్వీ గౌతమ్ (25 పరుగులు) ఫర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో అష్లీ గార్డ్‌నర్, అనబెల్, అలన కింగ్ తలో 2, నికోల కేరీ, మేగన్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా విజయంతో ముడు వన్డేల సిరీస్‌ను ఆసీస్ ఇంకో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో దక్కించుకుంది. మంగళవారం జరిగిన తొలి వన్డేలోనూ భారత్ ఓడింది. ఇక ఇరుజట్ల మధ్య నామమాత్రమైన మూడో మ్యాచ్ మార్చి 01న ఓవల్ వేదికగానే జరగనుంది. ఆ తర్వాత మార్చి 06న ఏకైక టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది.



# అభిషేక్‌పై యువరాజ్ సింగ్ ప్రశంసలు



టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఎట్టకేలకు ఫామ్‌లోకి వచ్చాడు. ఈ టోర్నమెంట్‌లో వరుసగా నాలుగు ఇన్నింగ్స్‌ల్లో ఘోరంగా విఫలమైన ఈ యువ ఓపెనర్ తాజాగా జింబాబ్వేతో మ్యాచ్‌లో అర్ధ శతకంతో రాణించాడు. 30 బంతుల్లో 55 పరుగులు చేసి, తన ఫామ్‌పై మేనేజ్‌మెంట్‌కు ఉన్న అనుమానాలన్నింటినీ పటాపంచలు చేశాడు. ఈ క్రమంలోనే అతడి ఇన్నింగ్స్‌పై మాజీ క్రికెటర్, తన మెంటార్ యువరాజ్ సింగ్ మోటివేషనల్ మెసేజ్ పంపించాడు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ షేర్ చేశాడు. అభిషేక్ ఇన్నింగ్స్‌పై ప్రశంసలు కురిపిస్తూ మెసేజ్ రాసుకొచ్చాడు. 'అర్థంలేని చర్చలు జరుగుతున్నప్పుడు బ్యాటింగ్ తోనే మాట్లాడావు. అభిషేక్ సార్ ఇది మంచి ప్రదర్శన. ఇలాగే ముందుకు సాగిపో' అని ఇన్‌స్టా స్టోరీ రాసుకొచ్చాడు. అయితే ఈ టోర్నీలో అభిషేక్ వరుసగా ఫెయిల్ అవ్వడంతో అతడిపై తీవ్రంగా విమర్శలు వచ్చాయి. అందుకే అతడికి మద్దతుగా యువీ ఈ మెసేజ్ షేర్ చేశాడని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. అలాగే ఈ మ్యాచ్‌లో ఆకట్టుకున్న హార్దిక్ పాండ్య, అర్షదీప్ సింగ్‌పై కూడా యూవీ ప్రశంసలు కురిపించాడు. 'అద్భుతమైన పవర్ హిట్టింగ్. ఇన్నింగ్స్‌ను అద్భుతంగా ముంగించావు' అని హార్దిక్‌ను ప్రశంసించగా, 'స్పీడ్‌స్టర్ అర్షదీప్ ట్రిపుల్ ధమాకా. సరైన సమయంలో వికెట్లు తీసి ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెట్టావు' అని యువీ పోస్టు చేశాడు. ఇటీవల అభిషేక్ విఫలం అవ్వడం వల్ల అతడు తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నాడు. ఈ క్రమంలోనే పాకిస్థాన్ మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్ కూడా అభిషేక్‌పై తీవ్ర విమర్శలు గుప్పించాడు. 'అభిషేక్‌కు డిఫెన్సివ్ క్రికెట్ ఆడడం రాదు. స్కిల్స్ లేవు, అతడు ఓ స్లోగర్ మాత్రమే' అని వ్యాఖ్యానించాడు. అయితే ఆమిర్ వ్యాఖ్యలకు తాజాగా టీమ్‌ఇండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కౌంటర్ ఇచ్చాడు. తన యూట్యూబ్ ఛానెల్‌లో దీనిపై మాట్లాడాడు. 'అభిషేక్‌పై మహ్మద్ ఆమిర్ చేసిన కామెంట్స్ తాలూకు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



# శ్రీలంక జట్టులో భారీ మార్పులు..

టీ20 వరల్డ్ కప్ 2026లో దారుణ ప్రదర్శన తర్వాత శ్రీలంక క్రికెట్ జట్టులో మార్పులు చోటుచేసుకోనున్నాయి. సహ-ఆతిథ్య దేశం అయిన శ్రీలంక జట్టు టోర్నమెంట్ సూపర్-8 దశ నుండే నిష్క్రమించడం జట్టుకు, అభిమానులకు తీవ్ర నిరాశ కలిగించింది. పొట్టి ప్రపంచ కప్‌లో లంక ప్రదర్శన ప్రభావం జట్టు కెప్టెన్, సెలక్షన్ కమిటీపై పడే అవకాశం ఉంది. కెప్టెన్ దాసున్ షనకను తొలగిస్తారని మాజీ క్రికెటర్లు అంచనా వేశారు.గ్రూప్ స్టేజ్‌లో వరుసగా 3 మ్యాచ్‌లు గెలిచి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చిన శ్రీలంక జట్టుపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే లంక జట్టు సూపర్-8కు చేరుకోగానే, దాని ప్రదర్శన దారుణంగా తయారైంది. సూపర్ 8 పోరులో తొలి మ్యాచులో ఇంగ్లాండ్‌తో ఓటమి చవిచూసింది. ఆ తర్వాత న్యూజిలాండ్ సైతం లంకేయుల్ని తేలికగా ఓడించింది. ఈ రెండు వరుస ఓటములతో శ్రీలంక జట్టు దాదాపు సెమీఫైనల్ రేసు నుంచి తప్పుకున్నట్లే. 2014లో టీ20 వరల్డ్ కప్ గెలిచిన శ్రీలంక జట్టు, గత కొన్ని సంవత్సరాలుగా మేజర్ టోర్నమెంట్లలో టాప్-4 కి కూడా చేరుకోలేకపోతోంది. స్వదేశంలో ఆడటం కలిసొచ్చే అంశమైనా తీవ్రంగా నిరాశపరుస్తూ లంక జట్టు అంచనాలను అందుకోలేకపోయింది. మరోసారి ప్రపంచ కప్ నెరవేరకుండానే, కనీసం తుది పోరుకు సైతం చేరకుండానే ఇంటి బాట పట్టింది. దాంతో లంక క్రికెట్ బోర్డు కీలక నిర్ణయాలు తీసుకోనుంది.

# పాకిస్థాన్ మాజీ పేసర్ మహమ్మద్ అమీర్‌కు అశ్విన్ కౌంటర్



టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మపై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. అతనిది అసూయపడే బ్యాట్ స్వింగ్ అని కొనియాడాడు. అభిషేక్ శర్మ గాలిగాడంటూ పాకిస్థాన్ మాజీ పేసర్ మహమ్మద్ అమీర్ చేసిన వ్యాఖ్యలకు అశ్విన్ తనదైన శైలిలో కౌంటరిచ్చాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో డకౌట్ అయిన అభిషేక్ శర్మ.. జింబాబ్వేతో మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో ఎట్టకేలకు ఫామ్ అందుకున్నాడు. 30 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 55 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 72 పరుగులతో గెలిచి సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకుంది.ఈ మ్యాచ్ అనంతరం తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. అభిషేక్ శర్మను కొనియాడుతూ... మహమ్మద్ అమీర్‌కు కౌంటరిచ్చాడు. 'అభిషేక్ శర్మను 'స్లాగర్'(బంతిని విచక్షణారహితంగా బాదే వ్యక్తి) అని పిలుస్తూ మహమ్మద్ అమీర్ చేసిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. నేను ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నా.. మీరు అభిషేక్ ఆట గురించి ఏదైనా చెప్పండి. కానీ అతను మాత్రం స్లాగర్ కాదు. ప్రస్తుత క్రికెట్‌లో ఎవరైనా అసూయపడేంత గొప్ప బ్యాట్ స్వింగ్ అతని సొంతం. యువరాజ్ సింగ్ అతని మెంటార్ అని మనందరికీ తెలుసు.అభిషేక్ బ్యాట్ స్వింగ్ యువరాజ్ కంటే మెరుగ్గా ఉంటుంది.



# అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త చరిత్ర

ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా జైత్రయాత్ర కొనసాగుతోంది. గురువారం చెన్నై వేదికగా జరిగిన సూపర్-8 పోరులో భారత్ 72 పరుగుల తేడాతో జింబాబ్వేను చిత్తు చేసింది. ఈ విజయంతో భారత్ సెమీఫైనల్ బెర్త్‌కు అడుగు దూరంలో నిలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది. ఇది టీ20ల్లో భారత్‌కు అత్యధిక స్కోరు కాగా, వరల్డ్ కప్ చరిత్రలో రెండో అతిపెద్ద స్కోరు. బ్యాటర్లు శివాలెత్తిన వేళ, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ సరికొత్త రికార్డులతో చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ రికార్డుల వేట సాగించాడు. జింబాబ్వేపై 4 ఓవర్లలో కేవలం 24 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో టీ20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు 33 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్న జస్ప్రీత్ బుమ్రాను అర్ష్‌దీప్ అధిగమించాడు. కేవలం 19 మ్యాచుల్లోనే అర్ష్‌దీప్ 35 వికెట్లు తీసి ఈ ఘనత సాధించడం విశేషం. బుమ్రా 23 మ్యాచుల్లో 33 వికెట్లు తీయగా, అశ్విన్ (32 వికెట్లు), హార్దిక్ పాండ్యా (29 వికెట్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అంతేకాకుండా టీ20 వరల్డ్ కప్ చరిత్రలో ఒక లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌గా అత్యధిక వికెట్లు తీసిన ప్రపంచ రికార్డును కూడా అర్ష్‌దీప్ తన పేరిట రాసుకున్నాడు.

# గంభీర్-సూర్య వేసిన మాస్టర్ ప్లాన్ అదుర్స్

ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఎట్టకేలకు తన పవర్ ఏంటో చూపించాడు. సూపర్ 8 దశలో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ సిక్సర్ల సునామీ సృష్టించాడు. ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు వరుసగా మూడు సార్లు డకౌట్ (0) అయి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న అభిషేక్, సరైన సమయంలో ఫామ్‌లోకి వచ్చి అందరి నోళ్లు మూయించాడు. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన ఈ పోరులో కేవలం 30 బంతుల్లోనే 55 పరుగులు బాదాడు. ఇందులో 4 ఫోర్లు, 4 కళ్లు చెదిరే సిక్సర్లు ఉన్నాయి. టీ20 వరల్డ్ కప్‌లో అతనికి ఇది మొదటి హాఫ్ సెంచరీ కావడం విశేషం. అభిషేక్ శర్మ ఇలా ఒక్కసారిగా గాడిలో పడటం వెనుక టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వేసిన ఒక తెలివైన మాస్టర్ ప్లాన్ ఉంది. ఈ మ్యాచ్‌కు ముందు వరకు అభిషేక్ ఫామ్ చాలా దారుణంగా ఉండేది. లెఫ్ట్ హ్యాండర్ కావడంతో ప్రత్యర్థి జట్లు ఆఫ్ స్పిన్నర్లను రంగంలోకి దింపి అతడిని కట్టడి చేసేవి. అయితే ఈసారి గంభీర్-సూర్య ద్వయం ఒక వ్యూహాన్ని మార్చారు. ఇషాన్ కిషన్‌ను పక్కన పెట్టి, సంజూ శామ్సన్‌ను జట్టులోకి తీసుకోవడమే కాకుండా నేరుగా ఓపెనింగ్‌కు పంపారు. దీనివల్ల లెఫ్ట్-రైట్ కాంబినేషన్ కుదిరి జింబాబ్వే కెప్టెన్ లెక్కలు తలకిందులయ్యాయి. సాధారణంగా ఇద్దరు లెఫ్ట్ హ్యాండర్లు ఓపెనింగ్ చేస్తే ప్రత్యర్థులు ఆఫ్ స్పిన్నర్లతో బౌలింగ్ మొదలుపెడతారు. కానీ ఈసారి రైట్ హ్యాండర్ అయిన సంజూ శామ్సన్ క్రీజులోకి రావడంతో జింబాబ్వే ఆ సాహసం చేయలేకపోయింది. సంజూ స్పిన్‌ను అద్భుతంగా ఆడతాడు కాబట్టి, వారు పేసర్లను దించక తప్పలేదు. పేస్ బౌలింగ్‌ను చీల్చి చెండాడటంలో అభిషేక్ సిద్ధహస్తుడు. సరిగ్గా ఇదే జరిగింది. సంజూ శామ్సన్ 15 బంతుల్లోనే 24 పరుగులు చేసి మంచి పునాది వేయగా, అభిషేక్ తన దూకుడుతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. వీరిద్దరి మధ్య కుదిరిన 48 పరుగుల భాగస్వామ్యం ఈ టోర్నీలో భారత్‌కు అత్యుత్తమ ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్. పవర్ ప్లే ముగిసేసరికి భారత్ ఏకంగా 80 పరుగులు చేసింది. ఈ అదిరిపోయే ఆరంభం వల్లే టీమిండియా 256 పరుగుల భారీ స్కోరును సాధించగలిగింది. అభిషేక్ శర్మ తిరిగి ఫామ్‌లోకి రావడం, సంజూ శామ్సన్ మెరుపులు మెరిపించడం చూస్తుంటే గంభీర్ వ్యూహం నూటికి నూరు శాతం ఫలించిందని అర్థమవుతోంది.



# నిఖిల్ కూడా వారి దారిలోనే!



టాలీవుడ్‌లో ఓటీటీ విప్లవం రోజురోజుకీ మరింత వేగం అందుకుంటోంది. థియేటర్లతో పాటు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు కూడా స్టార్ హీరోలకు సమాన వేదికలుగా మారుతున్నాయి. ఈ క్రమంలో టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కూడా త్వరలో ఓటీటీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు ప్రకటించడం ఇండస్ట్రీలో చర్చనీయాంశమైంది. ఇప్పటికే పీరియడ్ యాక్షన్ డ్రామా స్వయంభుతో పాటు పలు భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న నిఖిల్, ఇప్పుడు డిజిటల్ వరల్డ్‌లో కూడా తన ముద్ర వేయాలని చూస్తున్నార

నిఖిల్ మాత్రమే కాదు, గత కొన్ని సంవత్సరాల్లో టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖ హీరోలు ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లలో అడుగుపెట్టారు. రానా నాయుడు వెబ్‌సిరీస్ తో ఇప్పటికే వెంకటేష్, రానా ఓటీటీ లోకి ఎంట్రీ ఇచ్చి, ఆడియన్స్ ను అలరించారు. ఇక నాగ చైతన్య దూత అనే వెబ్‌సిరీస్ ద్వారా ఓటీటీలో అడుగుపెట్టి తనలోని ఇంటెన్స్ యాక్టర్‌ను చూపించారు. ఈ సిరీస్‌కు విమర్శకుల ప్రశంసలు లభించాయి. ప్రయోగాలు చేయడానికి రెడీ సత్యదేవ్ కూడా పలు డిజిటల్ ప్రాజెక్టులతో ఓటీటీలో తన రేంజ్‌ను విస్తరించారు. థియేటర్లలో మాత్రమే కాకుండా, ఓటీటీ వేదికల ద్వారా కథల ఎంపికలో ప్రయోగాలు చేయడానికి హీరోలు ఆసక్తి చూపుతున్నారు. ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ కు పెరుగుతున్న ప్రాధాన్యం, పాన్ ఇండియా రీచ్, భాషా అవరోధాల తొలగింపు వంటి అంశాలు స్టార్ హీరోలను ఈ వైపు ఆకర్షిస్తున్నాయి. థియేట్రికల్ మార్కెట్‌కు పరిమితమైన కలెక్షన్లకు బదులుగా, డిజిటల్ ద్వారా గ్లోబల్ ఆడియెన్స్‌ను చేరుకునే అవకాశముండటం ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు ఇప్పుడు నిఖిల్ కూడా అదే దారిలో అడుగులు వేస్తుండటం విశేషం. ఇప్పటికే కార్తికేయ 3, ది ఇండియా హౌస్ వంటి ప్రాజెక్టులతో బిజీగా ఉన్న ఆయన, ఓటీటీ ద్వారా మరింత విభిన్నమైన కథాంశాలను అన్వేషించేందుకు సిద్ధమవుతున్నారు.

# ఉదయపూర్ ఎయిర్‌పోర్టులో కొత్త జంట సందడి



టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అత్యంత వైభవంగా వీరి వివాహం జరిగింది. అయితే పెళ్లయిన మరుసటి రోజు ఈ నూతన వధూవరులు ఉదయ్‌పూర్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యక్షమవడంతో అక్కడ ఒక్కసారిగా సందడి నెలకొంది. కొత్త పెళ్లికూతురు రష్మిక ఎరుపు రంగు సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోగా, విజయ్ స్టైలిష్ ఇండో-వెస్ట్రన్ అవుట్‌ఫిట్‌లో రాజసం ఉట్టిపడేలా కనిపించారు. తమ అభిమాన జంటను చూడటానికి ఎయిర్‌పోర్ట్‌కు భారీగా చేరుకున్న అభిమానులకు విజయ్, రష్మిక చిరునవ్వుతో అభివాదం చేస్తూ, ఫ్లయింగ్ కిసెస్ ఇస్తూ ఉత్సాహపరిచారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. వీరు నేరుగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీని, కేంద్రమంత్రి అమిత్ షాను కలిశారు.

------



# దీపిక అవకాశాలు చేజార్జు కుంటోందా ?

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె ఇటీవల వరుస వార్తలతో ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారుతున్నారు. ఆమె కండీషన్స్ కారణంగా ఇప్పటికే ఒప్పుకున్న ప్రాజెక్టులు చేజారిపోతున్నాయనే ప్రచారం గత కొద్ది రోజులుగా నడుస్తోంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న స్పిరిట్, కల్కి 2 చిత్రాల నుంచి ఆమె బయటకు వచ్చినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా మరో హాలీవుడ్ అవకాశం కూడా చేజారిందనే టాక్ వినిపిస్తోంది. హాలీవుడ్‌లో పాపులర్ సిరీస్‌గా రూపొందిన ది వైట్ లోటస్ నాలుగవ సీజన్ కోసం దీపికా పదుకొనే పేరును మేకర్స్ పరిశీలించినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గ్లోబల్ రీచ్ ఉన్న ఈ సిరీస్‌లో నటించే అవకాశం దక్కింది అంటే అంతర్జాతీయంగా మంచి గుర్తింపు దక్కే అవకాశం ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్ కోసం మేకర్స్ ఆమెను ఆడిషన్‌కు రావాలని కోరినట్లు సమాచారం. కానీ, తాను ఆడిషన్‌కు హాజరు కాలేనని దీపికా స్పష్టం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఆమె స్థానంలో మరో నటిని ఎంపిక చేసుకునే దిశగా 'ది వైట్ లోటస్' టీమ్ ముందుకు సాగిందని తెలుస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ సిరీస్‌లో నటించే అవకాశం కోల్పోయిందనే వార్తలతో దీపికా అభిమానులు నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికే కొన్ని పెద్ద ప్రాజెక్టుల నుంచి బయటకు వచ్చిన నేపథ్యంలో, హాలీవుడ్ కమ్‌బ్యాక్‌కు ఇది మంచి అవకాశంలా భావించకుండా ఇలా ఎందుకు బయటకు వచ్చిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

-------------------

# కామెడీలో కథాత్మక జోడింపు

## విష్ణు విన్యాసం మూవీ





శ్రీవిష్ణుని మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే పేరుంది. దానికి తగ్గట్టే 'విష్ణు విన్యాసం' సినిమాను మొదట్నుంచీ పూర్తి వినోదాత్మక చిత్రంగా ప్రచారం చేశారు. శ్రీవిష్ణు కామెడీ మూవీ అనగానే ఆడియన్స్‌లో అంచనాలు కామన్. దాంతో నిర్మాణంలో ఉండగానే సినిమాపై హైప్ మొదలైంది. దానికి తగ్గట్టు ప్రచార చిత్రాలు కూడా సినిమాపై అంచనాలు పెంచాయి. 'విష్ణు విన్యాసం' అనే టైటిల్ పెట్టి తొలి అడుగులోనే ఆడియన్స్‌లో మార్కులు కొట్టేశాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. విష్ణు(శ్రీవిష్ణు) ఓ కాలేజ్‌లో ట్రైనీ లెక్చరర్‌గా పని చేస్తుంటాడు. తను పర్మినెంట్ అవ్వాలంటే అల్రెడీ అక్కడ పనిచేస్తున్న లెక్చరర్స్‌లో ఎవరో ఒకరి దగ్గర అసిస్టెంట్‌గా కొన్నాళ్లు పనిచేయాలి. తనెవరి దగ్గరైతే పనిచేశాడో.. వాళ్లకు విష్ణు ప్రవర్తన, కేపబులిటీ నచ్చితే.. వాళ్లు కాలేజ్ హై కమాండ్‌కి రిఫర్ చేస్తే అప్పుడు అతను పర్మినెంట్ లెక్చరర్ అవుతాడు. దీనికోసం సర్వవిధాలా ప్రయత్నిస్తుంటాడు విష్ణు. అయితే.. విష్ణుని ఎలాగైనా కాలేజ్ నుంచి పంపించేయాలని కొందరు లెక్చరర్స్ ప్రయత్నిస్తుంటారు. విష్ణుని ఎవరి దగ్గరా చేరనీయకంపడా పావులు కదుపుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అదే కాలేజ్‌లో పనిచేస్తున్న లేడీ లెక్చరర్ మనీషా(నయన్‌సారిక) విష్ణుని తన అసిస్టెంట్‌గా చేర్చుకుంటుంది. మనీషా అదొక టైప్. అన్ని వ్యసనాలూ ఉన్నట్టు కనిపిస్తున్న మనీషా దగ్గర తప్పక పనిచేస్తుంటాడు విష్ణు. కొన్ని నాటకీయ పరిణామాల కారణంగా మనీషా, విష్ణు ప్రేమలో పడతారు. పెళ్లి కూడా చేసుకోవాలనుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో విష్ణుకు మనీషాకు సంబంధించిన ఓ నిజం తెలుస్తుంది. ఇంతకీ ఏవిటా నిజం? అసలు అన్ని వ్యసనాలూ ఉన్న అమ్మాయిలా మనీషా ఎందుకు కనిపించింది? అసలు శ్రీవిష్ణుకు మనీషా ఎందుకు దగ్గరైంది? మనీషాకూ, విష్ణుకీ పెళ్లి జరిగిందా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. కథలోని కాంప్లిట్టే వైరైటీగా ఉంది. ప్రారంభం నుంచి ప్రశ్నలతోనే కథను మొదలుపెట్టాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. జాతకాలను అతిగా విశ్వసించే హీరో.. జాతకంలో ఉండకూడని లోపం ఉన్న హీరోయిన్. ఇలాంటి ఇద్దరూ ప్రేమలో పడితే?.. అనేది ఈ కథలో కొత్తపాయింట్. దాన్ని దర్శకుడు మారుతీరావు వినోదాత్మకంగా చెప్పాడు.

# ది కేరళ స్టోరీ 2' చిత్రం విడుదలకు మార్గం సుగమం..

## స్టే ఎత్తివేసిన హైకోర్టు డివిజన్ బెంచ్

'ది కేరళ స్టోరీ 2' సినిమా విడుదల కాకుండా కేరళ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను డివిజన్ బెంచ్ ఎత్తివేసింది. దీంతో ఈ చిత్రం విడుదలకు మార్గం సుగమమైంది. ఈ చిత్రం విడుదల కాకుండా హైకోర్టు సింగిల్ బెంచ్ ఇటీవల స్టే ఇచ్చింది. సీబీఎఫ్‌సీ తీరును తప్పుబడుతూ సినిమాను పునఃపరిశీలించాల్సిందిగా ఆదేశించింది. 15 రోజుల పాటు సినిమాపై స్టే విధించింది.సింగిల్ బెంచ్ తీర్పును చిత్ర నిర్మాత కేరళ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. ఈరోజు సాయంత్రం వరకు ఇరువర్గాల తరపున సుదీర్ఘ వాదనలు విన్న జస్టిస్ సుశ్రుత్ అరవింద్ ధర్మాధికారి, జస్టిస్ పీవీబాలకృష్ణన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను ఎత్తివేసింది.2023లో విడుదలైన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్ 'ది కేరళ స్టోరీ 2' రూపొందింది. దీనికి కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించగా, విపుల్ అమృత్ లాల్ షా నిర్మించారు. ఉల్కా గుప్త, అదితి బాటియా, ఐశ్వర్య ఓజా ఈ చిత్రంలో నటించారు. నిజ జీవితంలో జరిగిన అంశాలతో ఈ చిత్రాన్ని రూపొందించినట్లు చెబుతున్నారు. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 27న విడుదల చేస్తామని చిత్ర బందం ప్రకటించగా, సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుతో వాయిదా పడింది. ఈరోజు డివిజన్ బెంచ్ తీర్పుతో ఈ సినిమా విడుదలకు అడ్డంకులు తొలగిపోయాయి.

# 'డెకాయిట్' కోసం వరంగల్ భద్రకాళి ఆలయంలో అడివి శేష్



విడుదలకు ముందు వరంగల్ భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు శేష్, మృణాల్‌పై చిత్రీకరించిన 'రుబరూ' అనే రొమాంటిక్ సాంగ్ విడుదల ప్రేమ, ప్రతీకారం నేపథ్యంలో పాన్ ఇండియా స్థాయిలో ఏప్రిల్‌లో రిలీజ్ వరుస విజయాలతో దూసుకుపోతున్న యంగ్ హీరో అడివి శేష్ తన తదుపరి చిత్రం 'డెకాయిట్' ప్రమోషన్లను వినూత్నంగా ప్రారంభించాడు. ఏప్రిల్‌లో సినిమా విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, చిత్ర బృందం వరంగల్‌లోని ప్రసిద్ధ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించింది. ఈ సందర్భంగా శేష్ మాట్లాడుతూ, ఈ సినిమా తనకెంతో ప్రత్యేకమని, కథ ప్రారంభ దశ నుంచే తాను భాగస్వామిని అయ్యానని తెలిపాడు.ప్రమోషన్స్‌లో భాగంగా చిత్రంలోని తొలి పాట 'రుబరూ'ను విడుదల చేశారు. అడివి శేష్, కథానాయిక మృణాల్ ఠాకూర్‌పై ఈ పాటను చిత్రీకరించారు. ఈ రొమాంటిక్ గీతం సినిమాలోని భావోద్వేగాలను చక్కగా ప్రతిబింబిస్తుందని అడివి శేష్ అన్నాడు. "ప్రేక్షకులతో ఈ కథను పంచుకునే ముందు, అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలనుకున్నాను. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఏప్రిల్‌లో మీరందరూ చూస్తారని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నాడు.

